## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 5: టీఎస్ఎస్ పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ ఛే నంబర్, జిందాతిలిస్మాత్, సాయిమధురానగర్, పటేల్‌నగర్ ఫీడర్ల పరిధిలో సోమవారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఛే నంబర్ ఫీడర్ పరిధిలోని గోల్నాక చర్చి, అశోక్‌నగర్, తిలక్‌నగర్, ఛే నంబర్ వెజ్ టేబుల్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 12 నుంచి 1.30గంట వరకు జిందాతిలిస్మాత్ ఫీడర్ పరిధిలోని జిందాతిలిస్మాత్, శంకర్‌నగర్, దుర్గానగర్, అన్నపూర్ణనగర్ పరిసర పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2.30 నుంచి 4 గంటల వరకు సాయిమధురానగర్ ఫీడర్ పరిధిలోని బతకమ్మకుంట, సాయి మధురానగర్, పోచమ్మబస్తీ, చెంచుబస్తీ పరిసర పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పటేల్‌నగర్ ఫీడర్ పరిధిలోని క్రిష్ణనగర్, పటేల్‌నగర్, అంబేద్కర్‌నగర్, ఆజాద్‌నగర్, వడ్డెరబస్తీ పరిసర పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

### లష్కర్ పరిధిలో..

బేగంపేట్, జనవరి 5: విద్యుత్ లైన్లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ కారణంగా మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో నిర్ధేశించిన సమయాల్లో నేడు (సోమవారం) విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్యారడైజ్ విద్యుత్ శాఖ ఏడీఈ అధికారులు తెలిపారు. మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ ధర్మకాంట ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మానస నర్సింగ్‌హోమ్, టెలిఫోన్ భవన్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. అలాగే పాలిక బజార్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు పాలిక బజార్, సౌత్ ఇండియన్ చర్చి, ప్రకాశ్ ఆసుపత్రి, పాతగాంధీ దవాఖాన ఏరియా, క్రిస్టల్ పాజా ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుంది. అలాగే బాటా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాగన్నకుంట, బన్సీలాల్ పేట్, బైబిల్‌హౌస్, గుజరాతీహౌస్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

# నిబంధనలను విధిగా పాటించండి

**ఎర్రగడ్డ చౌరస్తాలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం**

ఎర్రగడ్డ చౌరస్తాలో అవగాహన ప్రదర్శనలో సంఘం ప్రతినిధులు

అమీర్‌పేట్, జనవరి 5: రోడ్లపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించే వీలుందని విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పెసల మస్తాన్‌రావు పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడు వెంకట్ సోమ, ప్రతినిధులతో కలిసి ఆదివారం ఎర్రగడ్డ చౌరస్తాలో సంఘం ప్రతినిధులు బ్యానర్లు ప్రదర్శనతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రధాన రహదారులపై పాదచారులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు దాటేందుకు వీలుగా ట్రాఫిక్ అధికారులు ఏర్పాటు చేసిన రెడ్ లైట్లను వాహనాదారులు గౌరవించాలన్నారు. రెడ్ సిగ్నల్ ఉన్నా పాటించకుండా దూసుకువస్తున్న వాహనాల వల్ల పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. రహదారులపై వాహనాలు నడిపే సమయంలో ఎవరికి వారు తమ వంతు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపకుండా, రాంగ్ రూట్ డ్రైవింగ్ వద్దంటూ వివరించారు. వాహనాలు నడిపే వారు దృష్టి పెడితే ప్రమాదాలకు తావుండదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య కార్యదర్శి టీఎస్పీ ఆంజనేయులు, కోశాధికారి ఎండీ ఇబ్రహీం, ఉప కార్యదర్శి డీఎస్ రావు, ఈసీ సభ్యులు వి.సుదర్శన్‌రావు, భానోజీరావు, రాజారావు, గోపాలకృష్ణన్, కాశీ విశ్వనాథ్, దామోదర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి రండి

**ఎమ్మెల్యే తలసానిని ఆహ్వానించిన స్వర్ణగిరి ఆలయ చైర్మన్**

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆహ్వానిస్తున్న ఆలయ చైర్మన్, తదితరులు

సిటీబ్యూరో, జనవరి 5 (నమస్తే తెలంగాణ): భువనగిరి వద్దనున్న శ్రీస్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హాజరు కావాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఆలయ నిర్వాహకులు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ మేరకు ఆలయ చైర్మన్ మానేపల్లి మురళి, మానేపల్లి గోపి ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసానిని కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానం, జ్ఞాపికను అందజేశారు. వారి వెంట రాంగోపాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## అదనపు అంతస్తు నిర్మించాలని వినతి

ఎమ్మెల్యే తలసానిని కలిసిన హమాలీ బస్తీవాసులు

బన్సీలాల్‌పేట్, జనవరి 5: పద్మారావునగర్‌లోని హమాలిబస్తీ కమ్యూనిటీ హాలుపై అదనపు అంతస్తు నిర్మించాలని కోరుతూ బస్తీ కమిటీ నాయకులు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మారెడ్‌పల్లిలోని కార్యాలయంలో అయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీ హాలులోలో టాయిలెట్ రిపేర్ చేయించాలని, బస్తీలోని ఆలయ పరిసరాల్లో బండలు వేయించాలని, రాత్రి వేళల్లో బస్తీలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని వారు అయనను కోరారు. ప్రజలు చెప్పిన సమస్యలకు తప్పకుండా పరిష్కార చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తలసాని వారితో అన్నారు. బస్తీ కమిటీ అధ్యక్షుడు సుభాష్, నాయకులు కుశాల్, సత్యనారాయణ, శ్యామ్, సాయి గురు, నారాయణ పాల్గొన్నారు.

## పార్కుల నిర్వహణ పట్ల సంతృప్తి

జీవవైవిధ్య విభాగం మేనేజర్ జ్యోత్స్నను సన్మానిస్తున్న కాలనీవాసులు

అమీర్‌పేట్, జనవరి 5: జీహెచ్ఎంసీ జీవవైవిధ్య విభాగం ఆధ్వర్యంలో అధికారులు పార్కులు కొనసాగుతున్న తీరుపై దృష్టి సారించారు. ఈ మేరకు ఆయా పార్కుల నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న సంఘాల ప్రతినిధులతో జరుగతున్న సమావేశాల్లో భాగంగా జీవవైవిధ్య విభాగం మేనేజర్ జ్యోత్స్న సనత్‌నగర్ మోడల్‌కాలనీ పార్కును సందర్శించారు. పార్కులోని మొక్కలు, వాకింగ్ పాత్ ఇతర సౌకర్యాలను పరిశీలించిన జ్యోత్స్న మాట్లాడారు. కాలనీ నివాసితులు పార్కు నిర్వహణ కోసం తీసకుంటున్న చొరవను అభినందించారు. ఈ సందర్భంగా పార్కులో నెలకొన్న సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు కోరుతున్న విధంగా పార్కు పునరుద్ధరణ అంశాన్ని పరిశీలిస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కాలనీ నివాసితుల సంఘం ప్రతినిధులు డి.బుచ్చిబాబు, జేఎస్టీ శాయి, నాగమణి తదితరులు జీవవైవిధ్య విభాగం మేనేజర్ జ్యోత్స్నను సన్మానించారు.

## బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు శుభాకాంక్షలు

చిక్కడపల్లి, జనవరి 5: కనీస వేతనాల బోర్డు మాజీ చైర్మన్, బీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు పులిమామిడి నారాయణ ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన కె.విజయానంద్‌ను తెలంగాణ యాదవ మహాసభ అధ్యక్షుడు యల్లావుల చక్రధర్‌యాదవ్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు జ్ఞాపికను ఆయనకు బహూకరించారు.

– అమీర్‌పేట్, జనవరి 5:

## నిరాశ్రయులకు దుస్తుల పంపిణీ

నిరాశ్రయులకు పద్మారావు నగర్‌లోని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు పావని దుస్తులను తెలిపారు.

– బన్సీలాల్‌పేట్, జనవరి 5:

## పార్కు అభివృద్ధికి చేయూత అభినందనీయం

సత్తయ్య గోపమ్మ దంపతులను సత్కరించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 5: పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్ ఎంసీహెచ్‌కాలనీ పార్కులో ప్రజల సౌకర్యార్థం విరాళంగా సిమెంట్ కుర్చీలు ఇచ్చిన వనమల సత్తయ్య, గోపమ్మ దంపతులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదారతతో పార్కు అభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. పెద్ద ఎత్తున నిధులు కేటాయించి నియోజకవర్గంలో పార్కుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, ఎయిర్‌టెల్ రాజు, ఎంసీహెచ్ కాలనీ అసిసోసియేషన్ అధ్యక్షుడు వినీల్‌కుమార్, శ్రీకాంత్, అనంతకుమార్, అశోక్, చిక్కా దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ముగ్గుల పోటీలు

గంగపుత్ర మహిళలు వేసిన ముగ్గులు, మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న జడ్జిలు

సికింద్రాబాద్, జనవరి 5: వారాసిగూడ మహిళా సంఘం ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం కనుల పండువగా జరిగాయి. పోటీల్లో గంగపుత్ర మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. నామాలగుండులోని గంగపుత్ర వెల్ఫేర్ సొసైటీ భవనంపై మహిళలు ముగ్గులను ఆవిష్కరించారు. పోటీల్లో విజేతలతో పాటు చూడటానికి వచ్చిన మహిళలకు నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు రాచమల్ల స్వర్ణలత, నాగుల భారతి, వెంపటి గీత, వెంపటి పద్మావతి, కంటె శశిరేఖ, నాగుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సాహిత్యం ద్వారానే రాజ్యాధికారం

చిక్కడపల్లి, జనవరి 5: బహుజన సాహిత్యం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హుజురాబాద్ సెంకడ్‌క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ తాటిపల్లి ఈశ్వర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్యం ద్వారానే రాజ్యాధికార చైతన్యాన్ని ప్రజల్లో నింపవచ్చుఅని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతమ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అకాడమీ నాయకులు ఎర్రగుండ్ల వెంకటేశ్వర్, హెచ్ విష్ణు, డాక్టర్ కొట్ర బాలయోగి, మట్ట ప్రభాత్‌కుమార్, కేటీ షాజీ, మాంమిడ్ల సంతోష్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ


ఎమ్మెల్యే పద్మారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ హేమ


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

సికింద్రాబాద్, జనవరి 5: సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును కార్పొరేటర్ హేమ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పద్మారావుగౌడ్‌ను టకారబస్తీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**బొల్లారం:** మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని బోయిన్‌పల్లిలోని ఆయన నివాసంలో ఆదివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, లోక్‌నాథ్, నళిని కిరణ్, అనిత ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని బోయిన్‌పల్లిలోని ఆయన కార్యాలయంలో ఆదివారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సరాలు శుభాకంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు ఆకుల హరి, దేవులపల్లి శ్రీనివాస్, శరవీణ్, కుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**బేగంపేట్:** సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో పలువురు కార్యర్తలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన కిందిస్థాయి ఉద్యోగులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేషన్‌రాజు, మున్నీ నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.



## వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

మారేడ్‌పల్లి, జనవరి 5: రేపల్లె ప్యాసింజర్ జనరల్ బోగిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రేపల్లె నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 5లోకి వచ్చిన రేపల్లె ప్యాసింజర్ రైల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. ప్రయాణికుల ద్వారా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చూరీకి తరలించారు. మృతుడి వయసు సూమారు 40-45 సంత్సరాలు ఉంటాయని, ఒంటి పై ఎరుపు రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**మరో సంఘటనలో...**

రైలు బోగీల్లో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 6లో చిత్తాపూర్ వెళ్లడానికి ఉన్న రైలు బోగీల్లో గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చూరీకి తరలించారు. మృతుడి వయసు సూమారు 70-75 సంవత్సరాలు ఉంటాయని, ఒంటిపై బూడిద రంగు చొక్కా ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సావిత్రిబాయి పూలే మహిలకు స్ఫూర్తి

వనస్థలిపురం: దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తి అజరామరమని షీటీమ్స్ మాజీ ఇన్‌చార్జి, ఐపీఎస్ అధికారి శిరీష అన్నారు. మా భూమి సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో చింతలకుంటలోని వాసవి నిలయంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ప్రతి మహిళ సావిత్రిబాయి స్ఫూర్తిని కలిగి ఉండాలని శిరీష ఆకాంక్షించారు. పూలే ట్రస్ట్ చైర్‌పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ఆడ పిల్లల చదువు సమాజానికి ఎంతో అవసరమన్నారు. మహిళ చదువుకుంటే కుటుంబం, సమాజం, దేశం పురోగతిలో ఉంటాయన్నారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్బీనగర్ కోర్టు జడ్జి నిష్క పాత్రుడు, సామాజిక కార్యకర్త ముకుంద మాల హాజరయ్యారు.

## గ్రంథాలయ చైర్మన్ సందర్శన

ఎస్ఆర్‌నగర్ శాఖ గ్రంథాలయం నిర్వహణ పట్ల గ్రంథపాలకులు తీసుకుంటున్న చొరవను నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అభినందించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజతో కలిసి ఆదివారం గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఇక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చైర్మన్ పరిశీలించారు. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ ఇక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథపాలకులు ఎం.హరిబాబు చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు.

– అమీర్‌పేట్, జనవరి 5:

## సామాన్యుల గొంతుకగా డిజిటల్ మీడియా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, తదితరులు

చిక్కడపల్లి, జనవరి 5: సామాన్యుల గొంతుకగా డిజిటల్ మీడియా ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. డిజిటల్ జర్నలిస్ట్(డీఎంజేయూ) ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ప్రజాస్వామ్యం-డిజిటల్ మీడియా పాత్ర' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి హాజరై మాట్లాడుతూ ఈ రోజుల్లో డిజిటల్ మీడియా ప్రభావితం చేస్తుందని, డిజిటల్ మీడియా అణగారిన ప్రజల గొంతుకగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. డీఎంజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజేందర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ సోషల్ మీడియా ఫోరం కన్వీనర్ దేశాయి కరుణాకర్ రెడ్డి, డీఎంజేయూ జాతీయ గౌరవ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ జాన కిరెడ్డి, బొడ్డు అశోక్ తదితరలు పాల్గొన్నారు.